అవినీతి రహిత సమాజానికి కృషి చేయాలి

మహ బూబ్‌నగర్, డిసెంబర్ 3 : సమాజంలో అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని కలెక్టర్ విజ యేందిర బోయి అన్నారు. డిసెంబర్ 3 నుంచి 9వ తేదీ వరకు జరిగే అవినీతి నిరో ధక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఆమె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో అవినీతి రహిత సమాజం ఆవ శ్యకతను ఆమె నొక్కి చెప్పారు. బంగారు తెలంగా ణకు అవినీతి రహిత సమాజం దారి చూపుతుందని ఉద్ఘాటించారు. ప్రజల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, చట్టవిరుద్ధమైన మార్గాల్లో పనిని పొంద డానికి మధ్యవర్తులు అవినీతికి పాల్పడే అవకాశాన్ని ఆరికట్టాలని ఆమె అన్ని విభాగాల ప్రభుత్వ ఉద్యో గులను హెచ్చరించారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం ఏవో శంకర్, ఏసీబీ రేంజ్ ఇన్‌స్పెక్టర్లు సయ్యద్ అబ్దుల్‌ఖాదర్ జిలానీ, లింగస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఆర్టీసీ బస్సులను పెంచాలి

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

దేవరకద్ర, డిసెంబర్ 3 : నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సులను పెంచాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మంగ ళవారం హైదరా బాద్‌లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రితో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో చేయవల్సిన అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయాలని కోరారు. దీంతో మంత్రి సానుకులంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● కలెక్టర్ విజయేందిర బోయి

దివ్యాంగ విద్యార్థులకు ప్రశంసా పత్రం అందజేస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూ బ్‌నగర్, డిసెంబర్ 3 : దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం అంబేద్కర్ ఆడి టోరియంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాం గులకు సమాన అవకాశాలు, గౌరవంగా జీవించేందుకు కేంద్ర ప్రభుత్వం దివ్యాం గుల హక్కుల చట్టం 2016 అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో దివ్యాంగుల సమస్యలు పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకుంటునట్లు తెలిపారు. జిల్లాలో దివ్యాం గుల సమస్యలు పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు ఆంగవైకల్య నిర్ధారనకు సదరం క్యాంప్‌లు జిల్లా ప్రభుత్వ జనరల్ దవా ఖాలలో మంగళ, బుధ, గురువారాల్లో నవంబర్ మాసంలో నిర్వహించి 600 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇంకా మిగిలిన వారికి మీ సేవ ద్వారా స్లాట్‌ల ప్రకారం డిసెంబర్‌లో సదరం క్యాంపులు నిర్వహణ షేడ్యుల్ బుధవారం ప్రకటించనున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్రూం కేటా యింపులో దివ్యాంగులకు 5 శాతం కోటా కల్పించినట్లు ఆర్హత కలి గిన వారికి డబుల్ బెడ్రూం ఇండ్ల కేటా యింపు చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలం ఉన్న వారికి ఆర్థులైన దివ్యాంగులకు రూ.5లక్షలు సాయం అందించడం జరు గుతుందన్నారు. జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ కార్యద ర్శి ఇందిర మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. పారా లీగల్ వలం టీర్‌గా కమిటీల్లో దివ్యాం గులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. డీఆర్డీవో నర్సింహులు మాట్లాడుతూ జిల్లాలో 13,285 మందికి 5.33కోట్లు ప్రతి నెల పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జ్ఞానా, డీపీఆర్‌వో శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇన్సర్మేషన్ ఇంజినీర్ ఇస్తా బ్రహ్మ మాన సిక దివ్యాం గులు పాఠశాల వ్యవస్థాపకుడు చంద్రశేఖర్, రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, దివ్యాం గుల అసో సియేషన్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాస్ పరీక్షలపై శిక్షణ

నారాయ ణపేటరూరల్, డిసెంబర్ 3 : ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాను సారం విద్యార్థుల్లో సామర్థ్యాలను తెలుసుకొనేం దుకు గానూ బుధవారం న్యాస్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు న్యాస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రాజేంద్రకుమార్ తెలిపారు. ఈ పరీక్షల నిర్వహ ణలో భాగంగా మంగళవారం అబ్జర్వర్‌లకు, ఫి ల్డ్ ఇన్వేస్టిగేటర్‌లకు పరీక్ష విధానం, సీటింగ్ అరెం జ్‌మెంట్‌పై పేట ఆదర్శ బీఈడీ కళాశాలలో శిక్షణ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ మాట్లాడుతూ పేట జిల్లాలో మొత్తం 80 పాఠశాలల్లో ఈ పరీక్షలను నిర్వహిం చనున్నట్లు, ఇందులో 31 పాఠశాలల్లో 9వ తరగతికి చెందిన 769 మంది విద్యార్థులు, 27 పాఠశాలల్లో 6వ తరగ తికి చెందిన 799 మంది విద్యార్థులు, 34 పాఠశాలల్లో 9వ తరగ తికి చెందిన 953 మంది ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 10:30 గంటలకు పరీక్ష ప్రారంభం అ వుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీబీఎస్ఈ అబ్జర్వర్ సుమి ల్ విక్రమ్‌సింగ్, ఏఎంవో విద్యాసాగర్, ఊట్కూర్ ఎంఈవో రాం చం ద్రచారి, మిడ్‌డే మీల్స్ ఇన్‌చార్జి యాదయ్యశెట్టి, ఆర్పీలు స్వా మి, రాఘవేందర్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

కృష్ణ, డిసెంబర్ 3 : మండలంలోని ముడుమాల్ మండల పరిషత్ పాఠశాలను మండల ప్రత్యేకా ధికారి అబ్దుల్ ఖలీల్ మంగ ళవారం సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్య మైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం శేఖర్, ఉపా ధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), డిసెంబర్ 3 : కౌకుంట్ల మండలం రాజోళిలో నూతనంగా నిర్మించిన శివాలయం, విగ్రహాల ప్రతిష్ఠాపన పూజలు మంగళవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. అందులో భాగంగా మొదటి రోజు మంగ ళాచరణం, అగ్రోదకం, గోపూజ, ఆలయప్రదక్షిణ, పంచాచార్య ధర్మ ధ్వజారోహణం, నవగ్రహ మండప ప్రతిష్ఠ, యాగశాలప్రవేశం, మహాగ ణపతి, గౌరీపూజ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఉన్నారు.

రహదారిపై మురుగు నీరు

రహదారిపై పారుతున్న మురుగునీరు

బాలానగర్, డిసెంబర్ 3 : మండలంలోని గుండేడులో మురుగు నీరు రహ దారిపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతోంది. గ్రామంలోని గ్రామ పంచాయతీ సమీపంలో నేరళ్లపల్లి గ్రామానికి వెళ్లే రహదారి మలు పులోని మురుగు కాల్వలోని దుర్గంధంతో కూడిన నీరు గ్రామంలోని రహదారిపై ప్రవహి స్తోంది. దీంతో అనా రోగ్యాల పాలవుతున్నామని మట్టుపక్కల ప్రజలు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా పరి ష్కారం కావడం లేదని వాపో తున్నారు.

దివ్యాంగులను ప్రోత్సహించాలి

అడ్డాకులలో దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న ఎంఈవో

మూసా పేట(అడ్డాకుల), డిసెంబర్ 3 : దివ్యాంగులను తక్కువ చూడకుండా అవకాశం ఉన్న అన్నీ రంగాల్లో వారిని ప్రోత్సహించాలని ఎంఈవో కురు మూర్తి సూచించారు. అడ్డాకుల మండల వనరుల కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన దివ్యాంగులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎంఈవో కురుమూర్తి మాట్లా డారు. దివ్యాంగులకు క్రీడలు, సాంస్కృతిక పోటీలను నిర్వహించి బహుమ తులను అంద జేశారు. కార్య క్రమంలో ప్రధా నోపాధ్యా యులు జ్యోతి, రాములు, అక్బర్, ఆంజ నేయులు, శంకర్, శివశంకర్, చెన్నయ్య పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవా బ్‌పే ట, నవంబ ర్ 3 : మం డల కేం ద్రంలోని మం డల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రపంచ ది వ్యాం గుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉద్యోగులు దివ్యాంగులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీడీవో జయరాంనాయక్ మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతై నా ఉందన్నారు. కా ర్యక్రమంలో ఎంఈవో నాగ్యానాయక్, పంచాయతీ కార్యదర్శులు, ఉద్యో గులు పాల్గొన్నారు.

రూ.3,095 ధర పలికిన హంస

నారాయణపేట టౌన్, డిసెంబర్ 3 : పట్ట ణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగ ళవారం 151 క్వింటాళ్ల హంసరకం ధాన్యం విక్ర యానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.3,095, కనిష్ఠంగా రూ.1,910 ధర పలికింది. అదేవిధంగా 4,809 క్వింటాళ్ల సోనా రకం ధాన్యం విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.2,750, కనిష్ఠంగా రూ.1,641 ధర పలికాయి. 1,164 క్వింటాళ్ల ఎర్రకందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.11,379, కనిష్ఠంగా రూ.9,300 ధర పలికాయి. 309 తెల్లకం దులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.11,425, కనిష్ఠంగా రూ.10,231 పలికినట్లు మార్కెట్ యార్డు సూపర్ వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), డిసెంబర్ 3 : బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ తల నొప్పి భరించలేక ఓ యువకుడు పురు గు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన చింతకుంట మండలం మద్దూరు గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై శేఖర్ కథనం మేరకు చిన్నచింతకుంట మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన విజ యకుమార్(17) ఆరు నెలలుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నాడు. ఈ మధ్య తీవ్ర మైన తల నొప్పి రావడంతో ఆ బాధ తట్టు కోలేక మంగళవారం ఉదయం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు తెలిపి వెంటనే ఆత్మకూరు ప్రభుత్వ దవా ఖానకు చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు దవాఖాన వైద్యులు చెప్పినట్లు ఎస్సై వెల్లడించారు. మృతుడి తల్లి మణెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

అబద్ధపు గ్యారెంటీలతో మోసం

మక్తల్, డిసెంబర్ 3 : కాంగ్రెస్ ఎన్నికల్లో చెప్పినవి ఆరు గ్యారెంటీలు కాదని, అబద్ధపు గ్యారెం టీని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం సంగంబండలో మాజీ ఎంపీటీసీ బలరాం డ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లా డారు. ఏడాది పాలనలో ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెర వేర్చలేదని మండిప డ్డారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ జానకి

నిజాయితీగా ఉండాలి

● మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి

జడ్చర్ల, డిసెంబర్ 3 : వృత్తిపర మైన విధులు నిర్వహిస్తూ జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణ, నిజా యితీగా ఉండాలని మహ బూబ్‌నగర్ జిల్లా ఎస్పీ జానకి అన్నారు. మహబూ బ్‌నగర్ జిల్లా నుంచి పోలీసుశాఖకు ఎంపికైన వారికి మంగ ళవారం జడ్చర్ల పోలీసు శిక్షణా కేంద్రంలో పోలీసు విధులను గురించి క్రమ శిక్షణ తదితర అంశాలపై ఆమె దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కొత్తగా విధుల్లో చేరిన పోలీసులకు పలు అంశాలను వివరించా రు. బాధతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసాను ఇవ్వాలని సూచించారు. వి ధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసిం గ్‌కు ప్రాధాన్య మివ్వాలని, పోలీసు శాఖకు ఎంపికైన ప్రతిఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎ లాంటి ప్రలో భాలకు లొంగకుండా సేవలందించాలన్నారు. చిత్తశుద్ధితో నిజా యితీగా విధులు నిర్వర్తించే పోలీసులను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో అమలుచేయాలని, పోలీసుశాఖ ఏర్పాటు చేసిన కొత్త టెక్నాల జీ ని యోగిస్తూ నేరాల నియంత్రణకు విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేశ్‌కుమార్, డీటీసీ డీఎస్పీ నర్సిం హులు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

● అదనపు కలెక్టర్ మోహన్‌రావు

ర్యాలీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 3 : ఆరోగ్యంపై ప్రతిఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ మోహ న్‌రావు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానం వద్ద 2కే రన్‌ను మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి రన్స్ నిర్వహించడంతో యువత, వయో వృద్ధులకు అత్యంత సహకారంగా ఉంటుందన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటేనే జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, డీఆర్‌డీవో నర్సింహులు, డీపీఆర్వో శ్రీనివాస్, ఐసీడీఎస్ పీడీ జరీనా, డీఎంహెచ్‌వో కృష్ణ, ఎల్‌డీఎం కల్వ భాస్కర్, రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, ఎన్జీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, డీఐఈవో కౌసర్‌జ హన్ విద్యార్థినులు పాల్గొన్నారు.

పీఆర్సీని ప్రకటించాలి

మూసాపేట, డిసెంబర్ 3 : ప్రభుత్వం వెంటనే పీఆర్సీని ప్రక టించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ ఉపా ధ్యాయ సంఘుం మూసా పేట మండల నూతన కమిటీని మంగ ళవారం ఏక గ్రీవంగా ఎంపిక చేశారు. ఆ సంఘం సభ్యులు మూసా పేటలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలుగా రాధ, ప్రధాన కార్యదర్శిగా ఏ నరేశ్‌ను, కోశాధికారిగా అరు ణ్‌కుమార్‌రెడ్డి, ఉపా ధ్య క్షులుగా వెంకట్‌రాములు, జయం తిను ఎంపిక చేశారు. అదేవిధంగా వేముల కాంప్లెక్స్ అధ్య క్షుడిగా కృష్ణయ్య, జానం పేట కాంప్లెక్స్ అధ్యక్షుడిగా రాకేశ్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు పలువురు మాట్లాడుతూ పెండిం గ్‌లో ఉన్న డీఏలను వెంటనే ఇవ్వాలని, పీఆర్సీని ప్రక టించాలని, డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశా ధికారి భాస్కర్, శివరాజ్ ఉన్నారు.

2కే రన్ ప్రారంభం

2కే రన్ ప్రారంభిస్తున్న అనసూయ

నారాయ ణపేట టౌన్, డిసెంబర్ 3 : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగ ళవారం పురపాలక సంఘం కార్యాలయం నుంచి నిర్వహించిన 2కే రన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ జెండా ఊపి ప్రారంభించారు. అదేవి ధంగా కార్మికులకు, ఉద్యోగుల కోసం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మెప్మా ఉద్యో గులు స్టాల్స్ ఏర్పాటు చేసి వివిధ రకాల వస్తువులను ప్రదర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, కౌన్సిలర్లు, ఆర్‌పీలు ఉన్నారు.

రేపు

పీయూలో ప్రాంగణ ఎంపికలు

మహబూ బ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 3 : పాల మూరు యూనివర్సిటీ పీజీ కళాశాల సెమినార్ హాల్‌లో ఈనెల 5న ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకిరణ్ తెలిపారు. మంగళవారం పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో పీబీసేల్స్ ఆఫీసర్ నియామకాలకు ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభ వేతనం రూ.30వేల నుంచి రూ.45వేల వరకు ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇంట ర్వ్యూకి హాజరు కావాలన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



కృష్ణ మండలంలో గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వాకిటి

మాగనూరు/కృష్ణ, నవంబర్ 3 : మాగ నూరు, కృష్ణ మండలాల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పలు అభివృద్ధి పనులను మంగళవారం ప్రారం భించారు. కృష్ణ మం డలంలోని తంగిడిగిలో రూ.20లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ, కృష్ణలో రూ.12లక్షల అంగ న్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం మాగ నూరులో పాత గ్రామపంచాయతీ భవనం ఎదుట అంగ న్‌వాడీ కేంద్రం ఏర్పాటు కోసం భూమిపూజ నిర్వహించా రు. కార్యక్రమంలో సీడీపీవో సరోజిని, సూ పర్ వైజర్లు అమ్మక్క, అరుణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారికి ఘన నివాళి

నవాబ్‌పేట : నివాళులర్పిస్తున్న నాయకులు

అడ్డాకులలో నివాళులర్పిస్తున్న నాయకులు

నవా బ్‌పేట/మూసా పేట(అడ్డాకుల), నవంబర్ 3 : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసు వులు బాసిన శ్రీకాంతాచారి వర్ధంతిని మంగ ళవారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవి ధంగా అడ్డాకుల మండల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ అవర ణలో శ్రీకాం తాచారి వర్ధం తిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు భోజయ్యాచారి, వెంకటయ్యాచారి, పాండురంగాచారి, సుధాకర్‌చారి, శేఖరాచారి, శ్రీనివాసాచారి, బ్రహ్మంచారి, సత్యంచారి, గణేష్‌చారి, వీరన్నచారి అడ్డాకుల మండల జేఏసీ కన్వీనర్ భీమన్న యాదవ్, బీఆర్ఎస్ యూత్ కమిటీ మండలాధ్యక్షుడు బాలరాజు, రాజునాయక్, రాజీవ్‌గాంధీ, రమేశ్, అఫ్సర్ పాల్గొన్నారు.

సీఎం కప్‌ను విజయవంతం చేయాలి

● ఎంపీడీవో జయరాంనాయక్

నవాబ్‌పేట : సీఎంకప్ టోర్నీపై సమీక్ష చేస్తున్న ఎంపీడీవో జయరామ్‌నాయక్

నవా బ్‌పేట, నవంబర్ 3 : మండల కేంద్రంలో ఈనెల 10వ తేదీన నిర్వహించే సీఎం కప్ టోర్నీ విజయవంతం చేయాలని ఎంపీడీవో జయరాంనాయక్ కోరారు. మండల పరిషత్ కార్యాలయం లో సీఎం కప్ టోర్నీ నిర్వహణపై మంగ ళవారం పీ ఈటీలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి మండల స్థా యి టోర్నీకి పంపాలని సూచించారు. మండల స్థాయిలో మంచి ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను మండల జట్టుకు ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, ఎంఈవో నాగ్యానాయక్, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, డిసెంబర్ 3 : ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సీఎం కప్పు క్రీడల ను విజయవంతం చేయాలని మండల స్పెషలాఫీసర్ వేణుగోపాల్ కోరారు. మంగ ళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడు తూ ఈనెల 7, 8వ తేదీల్లో గ్రామ, మండల స్థా యిల్లో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి పంపుతారని ఆయన తెలిపారు. 18ఏండ్ల నుం చి 36 సంవత్సరాల వయస్సు యువతీ, యు వకులు పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. పోటీల్లో కబడీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్‌బాల్, యోగా క్రీడలు ఉంటాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ రెహమాన్, ఎంపీవో శ్రీదేవి, ఎస్సై అబ్దుల్ ఖాదర్, వ్యాయామ ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడిపై దాడి హేయం

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

జడ్చర్ల, డిసెంబర్ 3 : బాదేపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు వడ్డెన్నపై ఓ విద్యార్థి తండ్రి భౌతికంగా దాడి చేయడాన్ని జిల్లాలోని పలు సంఘాలకు చెందిన ఉపాధ్యాయులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఉపాధ్యా యులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులను సక్రమమైన మార్గంలో పెట్టడం కోసం శ్రమించే ఉపాధ్యాయుడిపై దాడిచేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు చేరుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి బాధ్యు డైన వ్యక్తిపై తగిన చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపా ధ్యా యుల సంఘం నాయకుడు గోవిం దాయక్, తపస్ జిల్లా ఉపా ధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు సునీల్‌కుమార్, బాబునాయుడు, ఉపా ధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కారును ఢీ కొట్టిన లారీ

మూసా పేట(అడ్డాకుల), డిసెంబర్ 3 : ముందు వెళ్తున్న కారును లారీ ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరికి గాయాల య్యాయి. ఎస్సై శ్రీనివాసులు కథనం మేరకు గద్వాలకు చెందిన నవీన్‌కుమార్ ఆయన భార్య తోపాటు కలిసి కారులో గద్వాల నుంచి హైదరా బాద్‌కు వెళ్తున్నారు. మార్గ మధ్యలో అడ్డాకుల మండలంలోని శాఖా పూర్ శివారులో జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న కారును వెనుకవైపు నుంచి వచ్చిన లారీ ఢీ కొట్టినట్లు తెలిపారు. దీంతో కారులు ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలు కాగా, కారు ధ్వంసమైనట్లు తెలిపారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

మూసాపేట, డిసెంబర్ 3 : ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటనపై మంగళవారం చోటుచేసుకున్నది. ఎస్సై శ్రీనివాసులు తెలి పిన వివరాల మేరకు మండలంలోని మహ్మద్‌హుస్సేన్‌పల్లికి చెందిన ప్రకాశ్‌కు 12/12/2018న బిజినపల్లి మండలంలోని సల్కరపేట గ్రామానికి చెందిన గీత(24)ను ఇచ్చి వివాహం జరి పించారు. వారికి ముగ్గురు సంతానం ఉన్నారు. అయితే వివాహం అయిన కొంతకాలం సంతో షంగా ఉన్న, తరుచూ వరకట్నం కోసం తమ కూతురిని వేధిస్తున్నట్లు, అందులో భాగంగానే సోమవారం తమ కూతురు బాత్‌రూంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలి తల్లి సుశీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

బాలానగర్, డిసెంబర్ 3 : బాలానగర్ మండలం పెద్దాయపల్లి సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. ఎస్సై తిరుపాజీ కథనం ప్రకారం వనపర్తి నుంచి హైదరా బాద్ వెళ్తున్న తూఫాన్ వాహనం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో పెద్దాయపల్లి శివారులో వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తి హఠాత్తుగా వాహనానికి అడ్డంగా రావడంతో తూఫాన్ వాహనం సదరు వ్యక్తిని ఢీకొట్టి అదుపుతప్పి రహదారి పక్కకు దిగిపో యింది. ఈ ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రాథమిక దర్యాప్తు నిర్వహించిన అనంతరం పోలీసులు మృతుడిని కర్నూలు జిల్లా, డోన్ మండలం, ఎర్ర గుట్లకు చెందిన లారీ డ్రైవర్ ప్రవీణ్‌కుమార్ (35)గా గుర్తించారు.